# నాన్ పెయిడ్ మద్యం బాటిళ్ల పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం వినియోగిస్తున్నట్లు సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు నగర శివారు ప్రాంతాల్లో రెండు చోట్ల దాడులు నిర్వహించి 15 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కిషన్ కథనం ప్రకారం.. చేవేళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధి మేడిపల్లి, మొయినాబాద్‌లోని ఫాంహౌస్‌ల్లో పర్మిషన్ లేకుండా మద్యం వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఢిల్లీ, హర్యానా, గోవా నుంచి తెచ్చిన ఏడు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈవెంట్‌కు అనుమతి తీసుకోకపోవడంతో ఫాంహౌస్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

### ఘట్‌కేసర్‌లో విక్రయిస్తుండగా..

ఢిల్లీ నుంచి తెచ్చిన మద్యం బాటిళ్లను ఘట్‌కేసర్‌లో విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు లక్ష్మిరెడ్డిని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

# 'జిమ్స్' నిర్లక్ష్యం.. గర్భిణి మృతి

శంషాబాద్ రూరల్, మార్చి15: జిమ్స్ వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి చెందింది. ఈ విషాద ఘటన శంషాబాద్ మండలంలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి, బాధితుల వివరాల ప్రకారం మహేశ్వరం మండలం అమీర్‌పేట గ్రామానికి చెందిన ప్రమీల గర్భం దాల్చినప్పటి నుంచి ముచ్చింతల్‌లోని 'జిమ్స్'లో వైద్యం చేయించుకుంటున్నది. ఈ నెల 11న వైద్యశాలకు వచ్చిన ప్రమీలను 13 వరకు అబ్జర్వేషన్‌లో ఉంచిన డాక్టర్ పూజిత అనంతరం మందులు రాసిచ్చి నొప్పులు వస్తే తిరిగి వైద్యశాలకు రమ్మని చెప్పి ఇంటికి పంపించేసింది.

అయితే ఇంటికి వెళ్లిన ప్రమీల డాక్టర్ రాసిచ్చిన మందులు వేసుకోగానే పురిటి నొప్పులు రావడంతో పాటు ఛాతిలో నొప్పి వస్తుందని భర్త సాయిబాబుకు చెప్పగా వెంటనే ఆయన శుక్రవారం రాత్రి 10.30 గంటలకు జిమ్స్ దవాఖానకు తీసుకొచ్చాడు. అక్కడ సిబ్బంది పట్టించుకోక పోవడంతో పాటు వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో ప్రమీల చెమటలు పట్టి పడిపోయింది. మధ్యరాత్రి 12.00 గంటలకు వచ్చిన డాక్టర్ రామారావు ఆమెను పరిశీలించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మృత దేహాన్ని ఉస్మానియాకు తరలించారు.

అక్కడ పోస్టుమార్టం నిర్వహించి ప్రమీల కడుపులోని 9 నెలల బాలుడిని బయటికి తీశారు. ఇదిలా ఉంటే జిమ్స్ వైద్యులతో పాటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యూఎల్‌సీలో సరోజినీ గార్డెన్

- దానికి ఆనుకొని ఉన్న స్థలంలోనూ ఆక్రమణలు
- తప్పుడు ధ్రువపత్రాలతో బహుళ అంతస్తులకు అనుమతులు
- ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు
- అయినా ప్రభుత్వ పెద్దల సహకారంతో తొలగించిన ఆక్రమణదారులు
- తిరిగి ఏర్పాటు చేయబోగా అడ్డుకున్న వైనం
- ఐదుగురిపై కేసు నమోదు



యూఎల్‌సీ స్థలంగా అధికారికంగా రెవెన్యూ యంత్రాంగం మార్కింగ్ చేసిన దృశ్యం




ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులు తొలగించిన ప్రాంతంలో తిరిగి బోర్డును ఏర్పాటు చేసిన అధికారులు

కుత్బుల్లాపూర్, మార్చి15: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ సరోజినీగార్డెన్ స్థలం వివాదాస్పదంగా మారింది. పేట్‌బషీరాబాద్ విలేజ్‌లోని సర్వే నంబర్ '48/పీ' లో 5807 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సరోజినీ గార్డెన్ సైతం ఉంది. ఇటీవల ఆ స్థలంలో బహుళ అంతస్తులు నిర్మించేందుకు కొంతమంది తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అనుమతులు పొందారు. ఇది తెలుసుకున్న స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఈ యూఎల్‌సీ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని డిసెంబర్ 11న బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డులు కబ్జాదారులు తొలగించగా సమాచారం అందుకున్న కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు మార్చి 13న తిరిగి బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా కొంతమంది భూ ఆక్రమణదారులు అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ బోర్డులను ఏర్పాటు చేయకుండా అడ్డు తగిలారు. దీంతో ఆర్ఐ విజయ్‌కుమార్ పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల విధులకు భంగం కలిగించిన డి.రథన్ కుమార్, శ్రీనివాసరావు, డి.శేఖర్ బాబు, డి. వెంకట్ రావు, డి.సతీశ్‌బాబుపై ఫిర్యాదు చేయగా వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

### వివాదాస్పదంగా గార్డెన్ స్థలం..!

జీడిమెట్ల విలేజ్‌గాంధీ విగ్రహం వద్ద ఉన్న సరోజినీ గార్డెన్‌ను డెవలప్‌మెంట్ చేసేందుకు కొంత మంది వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి అనుమతులు పొందారు. సరోజినీ గార్డెన్‌ను ఆనుకొని ఉన్న యూఎల్‌సీకి చెందిన సర్వే నంబర్ '48/పీ' ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం ఈ స్థలంలో అధికారులు బోర్డులు ఏర్పాటు చేయడం.. సరోజినీ గార్డెన్ సైతం ఈ భూముల్లోనే ఉండటం కొసమెరుపు.

### ఆక్రమణలో అధికార పార్టీ నేతల అండదండలు..

జాతీయ రహదారి 44కు ఆనుకొని ఉన్న సరోజినీ గార్డెన్ స్థలం విలువ కోట్లలో ఉంది. ఈ గార్డెన్‌కు ఆనుకొని ఉన్న యూఎల్‌సీ స్థలాన్ని సైతం కబ్జా చేసేందుకు అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పాత్ర గణనీయంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ స్థలంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సృష్టించి బహుళ అంతస్తుల నిర్మాణం కోసం అనుమతులు పొందారు. గుట్టు చప్పుడు కాకుండా స్థలంలో బహుళ అంతస్తులు నిర్మించేందుకు పూనుకున్నారు. అయితే ఈ విషయం బయటికి పొక్కడంతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగి యూఎల్‌సీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. దీంతో సదరు ఎమ్మెల్సీ కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఆ స్థలాన్ని పరిశీలించాలని కోర్టు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. అధికారులు ఆ స్థలాన్ని ప్రభుత్వానికి చెందినదిగా తేల్చింది. ఇంత జరిగినా ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంత మంది పూనుకొని అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించడంతో ఆక్రమణదారులపై రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## హీరో విశ్వక్ సేన్ ఇంట్లో చోరీ

బంజారాహిల్స్, మార్చి15: సినీ నటుడు విశ్వక్ సేన్ ఇంట్లో చోరీ జరిగింది. శనివారం ఉదయం ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఫిలింనగర్ రోడ్ నంబర్ 8లో నటుడు విశ్వక్‌సేన్ తన తండ్రి రాజుతో కలిసి ఉంటున్నాడు. శనివారం ఉదయం 5.50 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి వీరి ఇంట్లోకి ప్రవేశించాడు. నేరుగా రెండో ఫ్లోర్‌లోని గదిలోకి వెళ్లి రెండు బంగారు ఉంగరాలు, హెడ్‌సెట్ తీసుకొని పారిపోయాడు. ఈ విషయాన్ని సీసీ టీవీలో గమనించిన విశ్వక్‌సేన్ తండ్రి రాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## లారీ ఢీ.. వాహనదారుడు మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి15: వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టగా ఓ ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కేరళకు చెందిన ఫన్నీ రాజన్(39) చింతల్‌లోని కాకతీయ నగర్‌లో ఉంటూ భార్గవ ఎంటర్ ప్రైజెస్‌లో సైట్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. శనివారం మియాపూర్ నుంచి కేపీహెచ్‌బీ కాలనీ వైపునకు బైక్‌పై వెళ్తుండగా హైదర్‌నగర్ పిల్లర్‌నంబర్ 681 వద్దకు రాగానే వెనుక నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టగా రాజన్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## సచివాలయంపై డ్రోన్ ఎగురవేత..

సిటీబ్యూరో, మార్చి15 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సచివాలయంపై డ్రోన్ ఎగురవేసిన ఇద్దరిని సైఫాబాద్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ నెల 11వ తేది రాత్రి ఇద్దరు డ్రోన్ ఎగురవేశారని సెక్రటేరియట్ అధికారులు సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వంశీ, నాగరాజు డ్రోన్ ఎగురవేసినట్లు గుర్తించిన అదుపులోకి తీసుకున్నారు. సచివాలయం అవుట్‌పోస్ట్, లాన్‌ఏరియాను చిత్రీకరించినట్లుగా అధికారులు తెలిపారు.

## వ్యాపారి హత్య కేసు.. ఇద్దరు అరెస్ట్

సైదాబాద్, ఫిబ్రవరి 15: దాడికి పాల్పడటంతో పాటు కిరాణ దుకాణ యజమాని మృతికి కారణమైన ఇద్దరు నిందితులను కంచన్‌బాగ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి ఈ కేసు వివరాలను శనివారం వివరించారు. హఫీజ్‌బాబానగర్‌కు చెందిన జాకీర్‌ఖాన్ (53) ఖుబా మసీదు ప్రాంతంలో కిరాణం షాపు నడుపుతుండగా.. పక్కనే ఆల్– అరబిక్ పాన్‌షాప్ ఉంది. ఆ షాపు యజమాని కస్టమర్ల కోసం రోడ్డుపై కుర్చీలు వేశారు. దీంతో కిరాణం షాపునకు వచ్చే వారికి అసౌకర్యంగా ఉందని ఈ కుర్చీలు తీయాలని కోరగా అల్– అరబిక్ షాపు యజమాని వినకపోవడంతో.. స్వయంగా జాకీర్‌ఖాన్ కుర్చీలను తీసేశాడు. ఇది అవమానంగా భావించిన నిందితులు జాకీర్‌ఖాన్‌పై దాడి చేశారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు జాకీర్‌ను వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి హఫీజ్‌బాబానగర్‌కు చెందిన మిర్జా ఫహీమ్ బేగ్, మీర్జా అజీమ్ బేగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు మహ్మద్ ఖురేషీతోపాటు మరికొందరు పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి తెలిపారు.

## యువతి అదృశ్యం



స్వప్న

కవాడిగూడ, మార్చి 15: పనికి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైంది. ఈ ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గాంధీనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.రాజు వివరాల ప్రకారం.. బన్సీలాల్‌పేట్‌లోని సీసీ నగర్‌లో మక్కల సత్యమ్మ(రేణుక) రాములు దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పెద్ద కూతురు స్వప్న (20) హిమాయత్‌నగర్‌లో హౌస్‌కీపింగ్ స్టాఫ్‌గా పని చేస్తున్నది. ఈ నెల13న పనికి వెళ్లిన ఆమె రాత్రి తొమ్మిది గంటలైనా తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు అంతటా వెతికారు. స్వప్న చింటూతో 8 నెలలుగా చాటింగ్ చేస్తున్నట్లు తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మణికొండలో ఆక్రమణల తొలగింపు..



సిటీబ్యూరో, మార్చ్ 15(నమస్తే తెలంగాణ): మణికొండలో హైటెన్షన్ విద్యుత్ తీగల కింద ఉన్న స్థలంతో పాటు నాలాను ఆక్రమించి ఏర్పాటు చేసిన రేకుల ప్రహరీని శనివారం హైడ్రా తొలగించింది. హైటెన్షన్ వైర్ల కింద నిర్మాణాలు చేపట్టవద్దన్న నిబంధనలను అతిక్రమించడం..బుల్కాపూర్ నాలాను ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేస్తున్నదంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. మణికొండ మర్రిచెట్టు వద్ద ఓ నిర్మాణ సంస్థ నాలాను కలిపేసుకుని హైటెన్షన్ వైర్ల కింద నిర్మాణాలు చేసినట్లు నిర్ధారణ కావడంతో రేకుల ప్రహరీని తొలగించింది.

# మల్టీ లెవల్ పార్కింగ్‌లో మడతలెన్నో..

(మొదటిపేజీ తరువాయి)

ఈ ప్రక్రియలో జరిగిన బాగోతాలు ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయి. వాస్తవానికి ఇక్కడ 484 గజాలు మాత్రమే నవ నిర్మాణ అసోసియేట్ సంస్థకు ఇచ్చినట్లు అధికారికంగా చెబుతున్నారు. కానీ 'నమస్తే తెలంగాణ' పరిశీలనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటి వరకు 484 గజాల జాగాను మాత్రమే ఆ కంపెనీ మల్టీ లెవల్ పార్కింగ్ యార్డు నిర్వహించుకునేందుకు అనుమతించింది. కానీ దాని వెనకాలే ఉన్న మరో 1000 గజాల పార్కు జాగాను కూడా ఆ సంస్థ చేతిలో పెట్టే కుట్ర జరుగుతున్నదని తెలిపోయింది. ఈ ఒక్క టెండర్‌తో కేటాయించిన 484 గజాల జాగాతోపాటు, అదనంగా 1000–1100 గజాల స్థలం నవ నిర్మాణ అసోసియేట్స్ సంస్థ చేతిలోకి అనధికారికంగా చేరనుందని వెల్లడైంది. పార్కింగ్ స్థలం లీజు పేరిట ఏకంగా కోట్లు విలువ చేసే 1000 గజాల విలువైన జాగాను ఎలాంటి టెండర్లు లేకుండానే నొక్కేసే బాగోతంలో బల్దియా అధికారులతోపాటు, ప్రభుత్వ పెద్దల హస్తంతోనే ఈ వ్యవహారం సజావుగా సాగిపోతున్నది.

### 1000 గజాల జాగా కోసం స్కెచ్..

జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించకుండా తిరస్కరించిన ఈ వ్యవహారం వెనుక పెద్ద స్కెచ్ ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పుడో వెనక్కి పంపిన దస్త్రాన్ని ఒక్క ఫోన్ కాల్‌తో మళ్లీ తెరమీదకు తీసుకురావడంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యక్తి పాత్ర ఉందని తెలిసింది. ఆయన వేసిన భారీ స్కెచ్ ప్రకారమే ఈ వ్యవహారం అంతా జరుగుతున్నదని సమాచారం. అయితే ఇందులో బల్దియా అధికారులు ఆ బడా నేతకు వంత పాడుతూ ఎంతో క్లిష్టమైన వ్యవహారాన్ని కూడా కేక్ వాక్‌లా మార్చివేయడం ఇప్పుడు ఆ విభాగాధికారులనే విస్తుపోయేలా చేస్తోంది. ప్రకటనల విభాగాన్ని గద్దలా హస్తగతం చేసుకునేందుకు హైడ్రా అధికారులను ముందుండి ఆ నేత నడిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే కేబీఆర్ పార్కు వద్ద విలువైన 1000 గజాల జాగా కోసం, కాగితాలపై 484 గజాల విస్తీర్ణంలో మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ పేరిట ప్రైమ్ ఏరియాలో బడా నేతలు అడుగుపెట్టారని, కేబీఆర్ పార్కు చుట్టూ ప్రస్తుతం ఎనిమిది ప్రాంతాల్లో పార్కింగ్ యార్డులు ఉన్నాయి. వీటిని కూడా తమ నియంత్రణలోకి తీసుకోవాలంటే... పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్న మల్టీ లెవల్ పార్కింగ్ యార్డ్ విజయవంతంగా కమిషన్ చేసేందుకు అధికారులతో పాటు, బడా నేతల అనుయాయులు వ్యవహారాన్ని నిత్యం పర్యవేక్షిస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారంలో జోనల్ కమిషనర్ స్థాయిలో ఉన్న సంబంధిత ఓ అధికారి పాత్ర ఉందని బల్దియాలో చర్చ జరుగుతున్నది.

### 'మల్టీ లెవల్' కోసం అన్ని బలి...

కేబీఆర్ పార్కు చుట్టూ వాకర్లకు, సందర్శకుల సౌకర్యం కోసం లూ కేఫ్ పేరుతో టయిలెట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడా మల్టీ లెవల్ పార్కింగ్ కోసం బలి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పార్కింగ్ యార్డులో ఉండే కేఫ్ మాత్రమే ఆ ప్రాంతంలో ఉండే విధంగా ఏర్పాట్లు ముమ్మరం చేశారు. అయితే కొత్తగా నిర్మిస్తున్న మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా స్వచ్ఛత కోసం ఏర్పాటు చేసిన లూ కేఫ్‌లను బలి చేయడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే వారికి నోటీసులు కూడా ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. తద్వారా ఆ స్థలాన్ని కూడా తమ వాణిజ్య అవసరాల కోసం వాడుకునే కుట్రకు తెరలేపనున్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా ఏర్పాటు చేసిన లూ కేఫ్‌లకు జాతీయ స్థాయిలో ప్రశంసలు వచ్చాయి. అదేవిధంగా ప్రధాన రహదారికి ఆనుకుని ఉండే పుట్ పాత్‌లు, బస్ స్టాప్‌లను తొలగించి రోడ్డు ఫేసింగ్‌కు వచ్చేలా రెస్టారెంట్స్, కాఫీ షాపుల లాంటి మడిగెలు ఏర్పాటు చేసే ప్రణాళికలు ఉన్నాయని, పార్కింగ్ కోసం అయితే భారీగా లాభాలు రావని, దీనొక మల్టీ పర్పస్ బిజినెస్ వెంచర్‌గా మార్చే ప్రకటనల నుంచి మొదలుకుని ఫుడ్ కోర్టుల వరకు ఇలా ఆ ప్రాంతాన్ని కమర్షియల్ సెంటర్‌గా మార్చనున్నారు.

### అస్మదీయులకు కట్టబెట్టేలా...

వన్ టైమ్ ప్యాకేజీ తీసుకుని అస్మదీయులకు ప్రాజెక్టు కట్టబెట్టే క్రమంలో... వివిధ ప్రాంతాల్లో ప్రకటనల వ్యాపారాన్ని తమకు ఇచ్చేలా కండిషన్లు కూడా ఉన్నాయని తెలిసింది. హోర్డింగుల వ్యాపారాన్ని చేజిక్కించుకునేందుకు ఈ టెండర్ రహదారిలా మారినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే పేరుకు అంత పారదర్శకంగా జరుగుతున్నదని బల్దియా వర్గాలు చెబుతున్నా.. వెనుక జరిగే బాగోతాలు, కుట్రల గురించి తెలిసి ఇప్పుడు బల్దియా వర్గాలే విస్తుపోతున్నాయి. ఇప్పటికే ఆ సంస్థ శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో భారీ డిజిటల్ తెరలను ఏర్పాటు చేసి దందాకు తెరలేపినట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ నిబంధనల విషయంలో పక్కాగా ఉండే హైడ్రా కంటికి మాత్రం ఆ నిబంధనలు పాటించని హోర్డింగుల వెలుగులు కనిపించడం లేదనే విమర్శలున్నాయి. ఇలా నగర శివారుల్లోని హోర్డింగులు, ప్రకటనల విభాగాన్ని తమ చేతుల్లోకి తీసుకునే కుట్రలో తొలి అడుగే కేబీఆర్ పార్కు మల్టీ లెవల్ పార్కింగ్ వ్యవహారమని సమాచారం. దీని తర్వాత ఒక్కొక్క ప్రాజెక్టును క్రమంగా అస్మదీయులకు కట్టబెట్టడమే అసలు ఉద్దేశమని, ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లు కూడా చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఒక్క టెండర్ ద్వారా కేబీఆర్ పార్కు వద్ద కోట్లు విలువ చేసే కమర్షియల్ స్థలాన్ని చేజిక్కించుకోవాలని ఆ సంస్థ వేస్తున్న అడుగులపై వాకర్లు కూడా నోరెళ్లబెడుతున్నారు.

# ప్రతి నిమిషానికి రెండు ఉల్లంఘనలు

(మొదటిపేజీ తరువాయి)

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 1320 నమోదు కాగా ఇందులో ఎక్కువగా ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వారు, అందులోనూ యువతే ఈకేసుల్లో ఎక్కువగా పట్టుబడుతుండడం గమనార్హం.

### సైరన్ల మోతలకు బ్రేక్..

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్‌డ్రైవ్‌లో ఇటీవల పంజాగుట్టలో పెంపుడుకుక్కకు కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయించేందుకు సైరన్‌మోగిస్తూ వెళ్తున్న అంబులెన్స్ డ్రైవర్‌ను పోలీసులు పట్టుకున్నారు. మరో సంఘటనలో బంజారాహిల్స్ నుంచి మాదాపూర్‌వైపు వెళ్తున్న ఒక అంబులెన్స్ జూబ్లిచెక్ పోస్ట్ దగ్గర ట్రాఫిక్‌రద్దీలో సైరన్ వేస్తూ వెళ్తుండగా.. అంబులెన్స్‌కు రూట్‌క్లియర్ చేసిన పోలీసులు తీరా లోపల చూస్తే డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ కనిపించాడు. అందులో పేషంట్లే లేరు. ఇటువంటి కేసులు సుమారుగా 1200కు పైగా ఈ వారం రోజుల్లో పోలీసులు గుర్తించారు. వీటిలో ప్రజాప్రతినిధులు, మాజీలు, కొందరు వీవీఐపీలు మాత్రమే కాకుండా నగరంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతూ దర్పం ప్రదర్శించడానికి తమ కార్లకు పోలీస్, అంబులెన్స్ సైరన్లు బిగించుకుని ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించిన వారు ఉన్నారు. వీరందరిపై కేసులు నమోదు చేయడంతో పాటు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. సిటీలో 1500 అంబులెన్స్‌లు ఉండగా వీటిలో 40శాతం అంబులెన్స్‌లు అత్యవసర సేవల పేరుతో మామూలు పనులకు కూడా సైరన్ మోగిస్తూ వెళ్తున్నట్లు గుర్తించారు. అత్యవసర పరిస్థితులు లేకున్నా సైరన్‌లు వేసి అంబులెన్స్‌లు నడపడం డ్రైవర్లు అలవాటుగా మార్చుకున్నారు. వీరికి వార్నింగ్ ఇచ్చి మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని, ఎమర్జెన్సీ సేవలకు అంతరాయం కలగకుండా స్వీయనియంత్రణ పాటించాలని సూచించారు.



**పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లో నమోదైన కేసులు:**

| తేదీ | రాంగ్‌రూట్ | నంబర్‌ప్లేట్ అతిక్రమణ |
|---|---|---|
| 03.03.2025 | 1702 | 227 |
| 04.03.2025 | 2767 | 364 |
| 06.03.2025 | 2974 | 296 |
| 09.03.2025 | 1904 | 181 |
| 10.03.2025 | 2285 | 254 |

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు:
(ఫిబ్రవరి 22 నుంచి ఫిబ్రవరి 28 వరకు)
కేవలం వారం రోజుల్లో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు : 1320
ఇందులో 18–30 ఏండ్ల వయసు వారి సంఖ్య : 551
300 శాతానికి పైగా తాగిన వారు : 10
2024లో రోడ్డు ప్రమాదాల్లో :
మరణించిన వారు:303
గాయపడిన వారు: 3065

# దవాఖానల్లో లిఫ్టులు సేఫేనా?

(మొదటిపేజీ తరువాయి)

మారింది. ఇదిలా ఉండగా లిఫ్టుల నిర్వహణ బాధ్యతను 'కాంప్రెహెన్సివ్ యానువల్ మెయింటెనెన్స్' అనే ప్రైవేటు సంస్థ కాంటాక్ట్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు గాంధీ అధికారులు తెలిపారు. ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే సిబ్బంది వచ్చి వాటికి మరమ్మతులు నిర్వహించి తిరిగి పనిచేసేలా చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు. కరెంటు సరఫరా ఆగిపోతే జనరేటర్ల సదుపాయం కూడా అందుబాటులో ఉన్నదని వారు అన్నారు.

### నిమ్స్‌లో..

నిమ్స్ ప్రతినిత్యం వేలాది మంది రోగులు వైద్యసేవల నిమిత్తం ఆయా బ్లాక్‌లలో ఉన్న లిఫ్టులను వినియోగిస్తారు. దవాఖాన మొత్తంలో 22 లిఫ్టులు ఉన్నాయి. కానీ ఒక్క లిఫ్ట్ ఆపరేటర్ కూడా లేకపోవడం గమనార్హం. అసలే అనారోగ్యంతో వచ్చే రోగులు పెద్ద సంఖ్యలో లిఫ్టుల్లో చిక్కుకుంటే తమ పరిస్థితి ఏంటని రోగులు, వారి సహాయకులు ప్రశ్నిస్తున్నారు. ఔట్ పేషెంట్ బ్లాకులో 7లిఫ్టులు మిలీనియం బ్లాకులో ఏడు ఫ్లోర్లకు వెళ్లేందుకు వీలుగా నాలుగు లిఫ్టులు స్పెషాలిటీ బ్లాకులో ఆరు ఫ్లోర్లకు ఆరు లిఫ్టులు ఉన్నాయి. ఇక ఎమర్జెన్సీ భవనంలో ఐదు ఫ్లోర్లు ఉండగా, ఐదు లిఫ్టులు ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో లిఫ్ట్ ఎక్కడం ఆర్టీసీ బస్సు ఎక్కడంతో సమానమంటూ రోగులు మండిపడుతున్నారు. ఓవర్ లోడ్ కారణంగా తరచూ అక్కడ లిఫ్టులు ఆగిపోతుంటాయని, వాటి గురించి పట్టించుకునే వారే లేరని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. 22 లిఫ్టులు ఉన్న నిమ్స్‌లో కేవలం ఒక్క టెక్నీషియన్ మాత్రమే ఉండగా అతను కూడా అందుబాటులో ఉండరని రోగులు ఆరోపిస్తున్నారు. దీంతో నిమ్స్‌లో లిఫ్ట్ భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

### పేట్లబుర్జ్ ప్రసూతి దవాఖానలో..

గర్భిణిలు చికిత్స పొందే పేట్లబుర్జ్ ప్రసూతి దవాఖానలో లిఫ్టుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. సరైన నిర్వహణ లేక అవి ఎప్పుడు పనిచేస్తాయో, ఎప్పుడు మొరాయిస్తాయో తెలియదు. లిఫ్టులు పనిచేయకపోతే గర్భిణిలు ఉసూరుమంటూ మెట్ల మార్గమో లేక ర్యాంపు మార్గమో కాలినడకన పై అంతస్తులోని విభాగాలకు వెళ్లాల్సిందే. ఈ దవాఖానలో మూడు ప్రధాన లిఫ్టులు కొనసాగుతున్నాయి. ఇందులో శ్ర అవకాశం ఉంటుంది. కొన్ని సార్లు చైన్‌గేట్ డోర్లు ఉన్న లిఫ్టులు ఒక్కోసారి డోర్ తెరిచి ఉన్నా పైకీ లేదా కిందకు వెళ్లిపోతాయి. ఆ సమయంలో ఎవరైన లిఫ్ట్‌లోకి ప్రవేశిస్తున్నా లేక ద్వారా మధ్యలో ఉన్నా అది పైకి లేదా కిందకు వెళ్లే క్రమంలో ప్రజలు ఇరుక్కుపోయే ప్రమాదం ఉంటుంది. కొన్నిసార్లు లిఫ్ట్‌కు ఉన్న తీగలు తెగిపడడంతో లిఫ్టులు పై అంతస్తుల నుంచి కింద పడటం, లేదా లిఫ్ట్ పైకి రాకుండానే డోర్‌లు ఓపెన్ కావడంతో చూడకుండా ఒక్కసారిగా లిఫ్ట్‌లోపలికి కాళ్లుపెట్టినప్పుడు అదుపుతప్పి కిందపడిపోవడం వంటి ఘటనలు జరుగుతాయి. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు ప్రధానంగా నిర్వహణ సక్రమంగా ఉండాలి. నాణ్యమైన లిఫ్టులను వినియోగించాలి. దవాఖానలు, వ్యాపార సముదాయాలు వంటి ప్రాంతాల్లో కచ్చితంగా లిఫ్ట్ ఆపరేటర్ ఉండటం మంచిది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ASTROLOGY**

★శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

**PEST CONTROL**

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

**TOURS & TRAVELS**

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

★నేపాల్, ముక్తినాథ్, పశుపతినాథ్ 21/05; కాశీ, అయోధ్య, నైమిశారణ్యం, ప్రయాగ్ 24/04; పంచారామాలు, అన్నవరం 18/04. SKVM టూర్స్. Ph: 7032000178. NT-330652

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

**PLOT FOR SALE**

★*DTCP Approved Layout* in Low Budget & in very Prime Location @ 7,500/- only, hurry up only few Plots are available (EMI) beside the Houses at Kacharam, Aler. Ramesh (CMD) Ph. *9246575781*. NT-329225

★మంచి అవకాశం: యాదగిరిగుట్ట మండల పరిధిలో DTCP వెంచర్ నందు గజం కే. 8,999/- యాదాద్రి - మాసాయిపేట మెయిన్ రోడ్ ఫేసింగ్ వెంచర్. పదిరోజుల్లో పూర్తిగా డబ్బులు చెల్లించిన వారికి ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర: 9948047653. NT-329226

★హైదరాబాద్ నుండి 35 కి.మీ. ఫ్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో 100 చ.గజాల ప్లాట్ కేవలం రూ. 6 లక్షలు మాత్రమే, స్పాట్ రిజిస్ట్రేషన్, విప్రో సెజ్ ప్రక్కన. Cont: 8008091512. NT-329227

**FLAT FOR SALE**

★2BHK Flat Resale @ 28L., CIFL Colony, East Anandbagh, Malkajgiri, Contact: 8919635203. NT-09252

**HOUSE FOR SALE**

★Old House 266 Sq.yrds., Nort-West Corner, 30 Ft. x 20 Ft. Road at Pebbair Muncipality for Sale. 9700678568. NT-09462

**RENTAL PROPERTY**

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

★Open Plot 3200 Sq.yds. available at Shameerpet can be used for Stock Yard /Dumping Yard and Small Shed with Servant Borewell also available. Monthly Rent 65K and Six Months Advance. Contact No: 9851582580, 9951016312. NT-09714

★Residential Property available at Mahalakshmi Fortune, Opp: St. Ann's, West Maredpally, 2700 Sft. 3BHK Semi Furnished for Residential purpose at 4th Floor. Total No of Floors 5. Monthly Rent is 70K and 3 Months Advance. Monthly Maintenance is Rs. 5,000/-, Car Parking Space is available for 2 Nos. Contact No: 9851582580, 9951016312. NT-09711

★Commercial Property available at Ispat Bhavan, Ranigunj 1100 Sft. for Office purpose at Third Floor, total No. of Floors 4 and Fully Furnished. Monthly Rent is 70K and 6 Months Advance. Monthly Maintenance Rs. 5,000/-, Car Parking Space is available for 1 No. Contact No: 9851582580, 9951016312. NT-09709

★Residential Property available at Sri Chakra Avenue, Dairy Farm Road, Bowenpally, Flat available at 3rd Floor 1600 Sft. Furnished. Total No. of Floors 4, Monthly Rent is 35K and Three Months Advance. Monthly Maintenance is Rs. 2,000/-, Car Parking available for 1 No. Contact No: 9851582580, 9951016312. NT-09712

★Industrial Shed available at Jeedimetla and ready to occupy. Total area 16770 Sft. EOT Crane is also available with 30 Tons Capacity. Monthly Rent is Rs. 6 Lakhs and Security Deposit 6 Months. Contract Period is for 5 years and Notice Period is 6 Months. Contact No: 9851582580, 9951016312. NT-09713

★Commercial Property available at Vaishnavi, Opp: Ispat Bhavan, Ranigunj, 1500 Sft. for Office purpose at 4th Floor. Total No. of Floors 5. Un-furnished. Monthly 70K and 6 Months Advance. Monthly Maintenance Rs. 5,000/-, Car Parking Space is available for 1 No. Contact No: 9851582580, 9951016312. NT-09710

**REAL ESTATE**

★Good Investment on Highway Facing Open Plots, Flats & Independent Houses all are available within your budget. Price Starts from: 15 Lakhs to 2 Cr. For Details please Call me @ 7032025559. NT-337311

క్లాసిఫైడ్స్

**LAND FOR SALE**




**FOR SALE**

★Good Runing Restaurant for Sale @ AS Rao Nagar with Equipments. Genuine Buyers Call: 9393123493, 7995900498. NT-329874

**WANTED**

jobs Apply Now!

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

★మీరు VRS, రిటైర్డ్, గృహిణిలు మరియు ఇతరులు ఎవరైనా, ఎటువంటి పెట్టుబడి లేకుండా పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ ద్వారా నెలకు 75,000 నుండి ఆపైన సంపాదించుకునే సువర్ణ అవకాశం. సంప్ర: Ph: 7032025559. NT-337310

**CHANGE OF NAME**

★I, DIVYA KOOVELIL THANKACHEN, W/o. Vanjarana Varun Raja, R/o. Plot No. 55 North part, Vintage Homes, Phase 3, Turkayamjal, Ragannaguda X Roads, Abdullapurmet, Ranga Reddy District, Telangana-501 510, have Changed My Name to DIVYA VARUN VANJARANA, W/o. Vanjarana Varun Raja. NT-330903

**LOST**

★I, VINDHYA KASHYAP CHAMARAJANAGAR VISWANATH, D/o. Viswanath Chamarajangar Narayanaswamy, R/o. Flat No. A302, Vertex Panache, Kokapet, Hyderabad, TG-75. Lost My Passport No: T7541132 while shifting the House on 1/11/2024. If found, pls. Cont: 9008184966. NT-329228

★I, MAHENDER KUMAR JAIN, Hyderabad, have Lost the Agreement of Sale executed on a Stamp Paper bearing Serial No. 37981, Dated 04-11-2022. If anyone finds it, please Contact: 9391001659. NT-329875

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205